# 3 Pack Book Set



# తెలంగాణ చరిత్ర

# తెలంగాణ కవులు - రచనలు

# తెలంగాణ ఉద్యమ పోరాట యోధులు


కె. శ్రీనివాస్ చౌహాన్
MBA, M.Sc, M.A, B.Ed



బాలు పబ్లికేషన్స్

తెలంగాణ వీరుడా ! కారణజన్ముడా !
నీ త్యాగం వృథా పోదు, మీ యాగం వృథా కాదు !
నక్షత్రాల్లా ఆకాశానికెక్కిన అమర వీరులారా !
మిమ్మల్ని కన్న తెలంగాణ మట్టి విశ్వమంతా పరిమళిస్తుంది.

Copyright © 2015
All rights including copyrights © reserved with the publishers.

*Published by*
**BALU PUBLICATIONS,** Dilsukhnagar, Hyderabad.

**2016**

**వెల : రూ. 150/-**

*For Copies*
All Leading Bookshops in Telangana State and Publications

**గమనిక:** ఈ పుస్తకంలోని సమాచారం పబ్లిషర్స్ అనుమతి లేకుండా కాపీచేసినచో చట్టప్రకారం తగు చర్యలు తీసుకొనబడును.

**Computer Typeseting : G. Pandu Ranga Rao, C : 9642192967**

# విషయసూచిక

## తెలంగాణ చరిత్ర
### సంస్కృతి, సాహిత్యం మరియు కళలు

పేజి. నెం.

1. నిజాం కాలంలో తెలంగాణ ........ 2-5

2. వివిధ జిల్లాలలో తెలంగాణ సాయుధ పోరాటాలు ........ 6-8

3. తెలంగాణ చరిత్ర (క్రీ.శ. 1150 నాటి నుంచి) ........ 9-12

4. ముల్కి ఉద్యమం, పెద్ద మనుషుల ఒప్పందం, ఆంధ్ర, తెలంగాణ కలవడం, 1969 ఉద్యమం, 610 జి.ఓ., మిలియన్ మార్చ్, సహాయ నిరాకరణ ఉద్యమం, ఆల్ పార్టీ మీటింగ్, చలో అసెంబ్లీ, సి.డబ్ల్యు.సి. ఆమోదం, క్యాబినెట్ ఆమోదం ........ 13-17

5. తెలంగాణ ముద్ర, పండుగలు, భాష, వస్త్రధారణ, కళలు, జనాభా ........ 18

6. తెలంగాణ సాహిత్యం ........ 19-22

7. తెలంగాణ జానపద కళలు, ప్రాచీన హస్తకళలు, నృత్యరీతులు ........ 23-28

8. తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు-చరిత్ర ........ 29-34

9. తెలంగాణ రాష్ట్రంలోని పురాతన కోటలు-వాటి చరిత్ర ........ 35-53

10. తెలంగాణకు సంబంధించిన ముఖ్యమైన అంశాలు (ఆబ్జెక్టివ్స్) ........ 54-67

# తెలంగాణ రాష్ట్రం

| | | |
|---|---|---|
| రాష్ట్ర ఆవిర్భావం | : | జూన్ 2, 2014 |
| వైశాల్యం | : | 1,14,800 చ॥ కి.మీ. |
| దేశంలో తెలంగాణ రాష్ట్ర వైశాల్యం | : | 2.79% |
| జనాభా (2011 లెక్కల ప్రకారం) | : | 3,52,86,757 |
| పట్టణాలు | : | 88 |
| జిల్లాలు | : | 10 |
| గ్రామాలు | : | 8, 400 |
| లోక్‌సభ స్థానాలు | : | 17 |
| అసెంబ్లీ స్థానాలు | : | 119 |
| పురుషుల అక్షరాస్యత | : | 52.9 % |
| మహిళల అక్షరాస్యత | : | 29.2% |
| మొత్తం అక్షరాస్యత | : | 66.46% |

**ఆంధ్రలో కలిపిన ఖమ్మం జిల్లాలోని మండలాలు :**

వేలేరుపాడు, కుక్కునూరు, చింతూరు, వి.ఆర్.పురం, భద్రాచలం, బుర్గంపాడు, కూనవరం

**రాష్ట్ర మంత్రివర్గం:**

| | | |
|---|---|---|
| ముఖ్యమంత్రి | : | కె. చంద్రశేఖర్ రావు |
| ఉపముఖ్యమంత్రి | : | మొహమ్మద్ అలీ |
| (రెవెన్యూ, పునరావాసం, యు.ఎల్.సి, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు) | | |
| ఉపముఖ్యమంత్రి | : | టి. రాజయ్య |
| (వైద్య, ఆరోగ్యం) | | |
| హోమ్ శాఖ మంత్రి | : | నాయిని నర్సింహారెడ్డి |
| (కార్మిక, ఉపాది  కల్పన, జైళ్ళు, అగ్నిమాపక) | | |
| ఆర్థిక శాఖ మంత్రి | : | ఈటెల రాజేందర్ |
| (ప్రణాళిక, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు) | | |
| నీటిపారుదల, శాసనసభా వ్యవహారాలు | : | టి. హరీష్‌రావు |
| వ్యవసాయం, హర్టికల్చర్, సెరికల్చర్, | | |
| పశుపాడి సంవర్థక శాఖ | : | పోచారం శ్రీనివాసరెడ్డి |
| అడవులు, పర్యావరణం | : | జోగు రామన్న |
| విద్య | : | జగదీష్ రెడ్డి |

| | | |
|---|---|---|
| ఐటి, పంచాయతీరాజ్ | : | కె.టి. రామారావు |
| రవాణా | : | పి. మహేందర్ రెడ్డి |
| ఎక్సైజ్ శాఖ | : | పద్మారావు |

**తెలంగాణ ప్రథములు:**

| | | |
|---|---|---|
| తొలి గవర్నర్ | : | ఇ.ఎస్.ఎల్. నరసింహన్ |
| తొలి ముఖ్యమంత్రి | : | కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు |
| శాసనసభ తొలి స్పీకర్ | : | సిరికొండ మధుసూదనాచారి |
| శాసనసభ తొలి డిప్యూటి స్పీకర్ | : | పద్మా దేవేందర్ రెడ్డి |
| శాసనమండలి తొలి చైర్మన్ | : | కె. స్వామిగౌడ్ |
| శాసనమండలి తొలి ప్రతిపక్ష నేత | : | కె. జానారెడ్డి |
| రాష్ట్ర తొలి ప్రదాన కార్యదర్శి | : | డాక్టర్ రాజీవ్ శర్మ |
| రాష్ట్ర తొలి డి.జి.పి | : | అనురాగ్ శర్మ |
| ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్ | : | అల్లం నారాయణ |
| రాష్ట్ర తొలి బ్రాండ్ అంబాసిడర్ | : | సానియామీర్జా |

**తెలంగాణ ఎంబ్లమ్ రూపకర్త :** ఏలే లక్ష్మణ్

(నల్గొండ జిల్లా, ఆత్మకూరు మండలం, కదిరేని గూడేనికి చెందిన ప్రముఖ చిత్రకారుడు తెలంగాణ ఎంబ్లమ్‌ను రూపొందించారు.)

**తెలంగాణ గేయం : జయజయహే తెలంగాణ జననీ జయకేతనం**

**తెలంగాణ గేయ రచయిత : అందెశ్రీ**

(అందెశ్రీ పూర్తి పేరు **అందె ఎల్లయ్య,** బిరుదులు: **ప్రజాకవి, ప్రకృతి కవి**, జన్మస్థలం: వరంగల్ జిల్లాలోని **రేబర్తి** గ్రామం).

## నిజాం కాలంలో తెలంగాణ

### నిజాం సంస్థానం

హైదరాబాద్ సంస్థానాదీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణ విమోచనోద్యమంగా పిలుస్తారు. రెండు వందల సంవత్సరాల దోపిడి, అణిచివేతకు నలభై ఏడు సంవత్సరాల తిరుగుబాటు, సాయుధపోరాటం ఒక దశ మాత్రమే. వివిధ సంఘాల, పార్టీల, ప్రజాస్వామికవాదుల, రచయితల, ప్రజల సంఘటిత క్రమ పరిణామ పోరాటమిది. హైదరాబాద్ సంస్థానంలో ప్రస్తుత తెలంగాణాతోపాటు మరాఠ్వాడ (మహారాష్ట్ర), బీదర్ (కర్ణాటక) ప్రాంతాలు ఉండేవి. 3 బాషా ప్రాంతాలకు చెందిన మొత్తం 16 జిల్లాలకుగాను 8 జిల్లాలు తెలంగాణ ప్రాంతానికి చెందినవి కాగా, మరాఠా, కన్నడ ప్రాంతాలకు చెందినవి 8 జిల్లాలుండేవి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిననూ నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. దేశమంతటా స్వాతంత్రోత్సవాలతో ప్రజలు ఆనందంతో గడుపుచుండగా నిజాం సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో కూరుకుపోయారు. హైదరాబాదు రాజ్యాన్ని పాలిస్తున్న ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ రాజ్యాన్ని సొంతం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ రజాకార్లను ఉసిగొల్పాడు. నిజాంకు

అండగా ఖాసింరజ్వీ నేతృత్వంలోని రజాకార్లు గ్రామాలపైబడి దోపిడిచేయడం, ఇండ్లు తగులబెట్టడంలాంటి నానా అరాచకాలు సృష్టించారు. అతని మతోన్మాద చర్యలు కోరల్చాచి వెయ్యి నాల్కలతో విషంకక్కాయి. హీనమైన బతుకులు వెళ్ళదీస్తున్న జనం గురించి అస్సలు పట్టించుకోకుండా ప్రజలనుండి బలవంతంగా వసూలుచేసుకున్న సొమ్ముతో విలాసాలు, జల్సాలు, భోగభాగ్యాలు అనుభవించేవారు. దీనితో రామానందతీర్థ నేతృత్వంలో ఆర్యసమాజ్ ఉద్యమాలు, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధపోరాటాలు ఉధృతమయ్యాయి. మొదట నల్గొండ జిల్లాలో ప్రారంభమైన ఉద్యమం శరవేగంగా నైజాం సంస్థానం అంతటా విస్తరించింది. రావి నారాయణరెడ్డి, చంద్ర రాజేశ్వరరావు, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం, మాడపాటి హనుమంతరావు, దాశరథి రంగాచార్య, కాళోజి నారాయణరావు, షోయబుల్లాఖాన్, సురవరం ప్రతాపరెడ్డి తదితర తెలంగాణ సాయుధ పోరాటయోధులు వారికి స్ఫూర్తినిచ్చే కవులు, రచయితల మూలంగా 1948లో ఉధృతరూపం దాల్చి చివరికి భారత ప్రభుత్వం సైనిక చర్యతో నైజాం సంస్థానాన్ని సెప్టెంబర్ 18, 1948న భారత్ యూనియన్‌లో విలీనం చేసుకుంది.

**నిజాం పాలనలో దురాగతాలు**

నీ బాంచన్ కాల్మొక్త అంటూ బతుకులీడ్చిన ప్రజలు నిజాం పాలనపై ఎదురుతిరగడానికి అంతులేని దురాగతాలే కారణం. నిజాం పాలన చివరి దశలో మానవరక్తాన్ని తాగే రాకాసి మూకలైన రజాకారు దళాల దురాగతాలకు అంతు ఉండేది కాదు. రైతులు పండించిన పంటలను కూడా వారికి దక్కనిచ్చేవారు కాదు. నాడు వేలమంది మహిళలు మానభంగాలకు గురయ్యారు. హిందూ మహిళలను నగ్నంగా బతుకమ్మ ఆడించేవారు. నిజాం పాలకులు ఉద్యమాలను ఆపడానికి ఉద్యమకారులను చిత్రహింసలకు గురిచేసేవారు. గోళ్ళ కింద గుండుసూదులు, బ్లేడ్లతో శరీరంపైన కోసి గాయాలపై కారం పోసేవారు. సిగరెట్లతో కాల్చేవారు. బ్రొటనవేళ్ళకు తాళ్ళు కట్టి తలకిందులుగా వేలాడదీసేవారు. చెవులకు బరువులు కట్టడం, ఛాతీపై పెద్దబండలు పెట్టడం, కాగేనూనెలో వేళ్ళు ముంచడం ఆనాడు సాధారణమైన శిక్షలు. ప్రజలవద్దనుంచి ముక్కుపిండి పన్నులు వసూలు చేసేవారు. ధాన్యాలను బలవంతంగా లాక్కొనేవారు. ప్రజలు తిండిలేక అలమటిస్తే పట్టించుకొనేవారు కాదు. నిజాంచే ఉసిగొల్పిన రజాకార్లు విచ్చలవిడిగా గ్రామాలపై పడి ఇండ్లు తగులబెట్టి, అందినకాడికి దోచుకొనేవారు. ఈ భయంకర పరిస్థితిని చూసి వందేమాతరం రామచంద్రరావు ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు నిజాం దుర్మార్గాలపై లేఖ అందించాడు.తమ జల్సాలకు విలాస జీవితానికి సరిపోయే విధంగా 90 రకాల పన్నులు విధించారు. ప్రజల బతుకు అధ్వాన్నమైంది. పన్నులు కట్టలేని పరిస్థితిలో గోళ్ళూడగొట్టారు. లెవీ కొలువకపోతే ఊరిమీద పడి రైతులు తినడానికి దాచుకున్న ధాన్యాన్ని దోచుకెళ్లిన సంఘటనలు అనేకం. ఎదిరించినందుకు బైరాన్‌పల్లిలో 108 మందిని కాల్చి చంపారు. నిర్మల్‌లో వెయ్యిమందిని ఉరితీశారు. గాలిపెల్లిని తగులపెట్టారు. ఇలాంటి సంఘటనలు లెక్కలేనివి. శవాలను బూటుకాళ్లతో తన్నిన నరహంతకులు, కిరాతకులు రజాకార్లు. నిజాం రాజుల దృష్టిలో ప్రజలంతా 'బాంచె'లు (బానిసలు). సామాజికంగా 'వెట్టి' అనే బానిసత్వ పద్ధతి అమలులో ఉండేది. యార్‌జంగ్ నేతృత్వంలోని మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థ బలవంతంగా హిందువులను ముస్లిం మతంలోకి మార్పిడి చేసేది. ఎదురు తిరిగిన వారిపై అరాచకంగా ప్రవర్తించేవారు. రజాకార్ ముఠాలు స్త్రీలను మానభంగాలకు గురిచేసి, వివస్త్రలను చేసి ఎత్తుకుపోయేవారు. చెట్లకు కట్టేసి కింద మంటలు పెట్టేవారు, జనాన్ని వరుసగా నిలబెట్టి తుపాకులతో కాల్చేవారు. బహిరంగంగా సామూహిక మానభంగాలు జరిపేవారు. దోపిడీ దృష్టి తప్ప స్థానిక ప్రజల పట్ల గౌరవం ఏమాత్రం ఉండేదికాదు. సంస్థాన ఉద్యోగాల్లో స్థానిక ప్రజల్ని పెట్టుకోకుండా ఉత్తర భారతం నుండి అపాకీలను రప్పించి నియమించారు. స్థానిక భాషల్ని, సంస్కృతులను అన్ని దశల్లోనూ నిర్దాక్షిణ్యంగా అణిచివేశారు. 'అరబ్బీ–అమృతం, పారశీ–తేనె, ఉర్దూ–కండశర్కర, తక్కిన భాషలన్నీ ఒంటికాలికింది దుమ్ము' అని

ఈసడించుకున్నారు. స్థానిక ఉర్దూను సైతం హీనంగా చూశారంటే తెలుగు పరిస్థితికి దిక్కులేదు. తుర్రేబాజ్ ఖాన్, బందగి, షోయబుల్లాఖాన్ లాంటి అనేక మంది ముస్లింలు కూడా నిజాం నిరంకుశ పాలనలో హత్యచేయబడ్డారు. 1942లో షేక బందరిని విసునూరు రామచంద్రారెడ్డి అనే భూస్వామికి చెందిన గూండాలు హత్య చేశారు.

### హైద్రాబాద్ విలీనంలో సర్దార్ పటేల్ పాత్ర

సైనిక చర్య విజయవంతం కావడానికి అప్పటి భారత హోంశాఖ మంత్రి సర్దార్ పటేల్ కృషి ఎంతో ఉంది. సర్దార్ వల్లభాయి పటేల్ రాజకీయ చతురతతో పోలీసు చర్య జరిపి నిజాం పాలనకు చరమగీతం పలికాడు. హైదరాబాదును ప్రత్యేక దేశంగా ఉంచాలని కనీసం పాకిస్థాన్‌లోనైనా విలీనం చేయాలని విశ్వప్రయత్నం చేసిన నిజాం పన్నాగాలను పటేల్ బద్దలు కొట్టాడు. నిజాం ఐక్యరాజ్యసమితికి భారతదేశంపై పిర్యాధు చేయడానికి దూతలను కూడా పంపాడు. భారతదేశంపై పోరాడటానికి విదేశాలనుండి ఆయుధ దిగుమతికి ప్రయత్నాలు చేశాడు. అయినా అతని ఆటలు, నిజాం ప్రధాని లాయక్‌అలీ నాటకాలు పటేల్ ఎదుట పనిచేయలేదు. పోలీసు చర్యలో భాగంగా నలువైపులనుంచి వస్తున్న భారత బలగాలను చూసి నిజాం కింగ్‌కోఠినుంచి బయటకు వచ్చి భారత ప్రతినిధి కె.ఎం.మున్షీని కలిశాడు. అప్పటికే సమాచార సాధనాలు తెగిపోవడంతో ఎటూ అర్థంకాక కాళ్ళబేరానికి దిగాడు. లొంగుబాటుకు మించిన తరుణోపాయం లేదని మున్షీ చెప్పడంతో నిజాం ఒప్పుకోక తప్పలేదు. బొల్లారం వద్ద నిజాం నవాబు సర్దార్‌పటేల్ ఎదుట తలవంచి లొంగిపోవడంతో సెప్టెంబరు 17, 1948న హైదరాబాదు రాజ్యం భారత యూనియన్‌లో విలీనమైంది. అప్పుడు ఇక్కడి ప్రజలకు అసలైన స్వాతంత్ర్యం లభించింది. నిజాం ప్రధాని లాయక్ అలీని తొలగించడమే కాకుండా ప్రజలకు నరకయాత చూపించిన ఖాసింరజ్వీని అరెస్టుచేశారు. ఆ తర్వాత హైదరాబాదు అసెంబ్లీని రద్దు చేయబడింది. హైదరాబాదు రోడ్లమీద ఇక తలెత్తుకు తిరగలేమని భావించిన లాయక్‌అలీ, ఖాసింరజ్వీలు మూటాముల్లెలు సర్దుకుని పాకిస్థాన్ పారిపోయారు.

### భారత ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ పోలో

నిజాం సంస్థానంపై భారత ప్రభుత్వం జరిపిన సైనిక చర్యకు “ఆపరేషన్ పోలో” అని పేరు. జనరల్ జె.ఎన్.చౌదరి నేతృత్వంలో సెప్టెంబర్ 13, 1948న సైనిక చర్య మొదలైంది. సైన్యం రెండు భాగాలుగా విడిపోయి విజయవాడ నుంచి ఒకటి, బీదర్ దిశగా రెండోది కలిసింది. మొదటి రెండురోజులు నిజాం సైన్యం తిరగబడినా ఆ తర్వాత క్షీణించింది. తాను ఓటమి అంచుల్లో ఉన్నట్లు గమనించి నిజాం నవాబు దిక్కుతోచని స్థితిలో లేక్‌వ్యూ అతిథి గృహంలో బంధించిన భారత ఏజెంట్ మున్షీని కలిసి లొంగిపోతున్నట్లు ప్రకటించాడు. దీనితో ఆపరేషన్ పోలో విజయవంతమైంది. సెప్టెంబర్ 13న జె.ఎన్.చౌదరి నాయకత్వాన ప్రారంభమైన దాడి సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగిపోవడంతో ఆపరేషన్ పోలో పేరుతో చేపట్టిన చర్య పూర్తయ్యింది. సెప్టెంబర్ 18న సైనిక చర్యకు నేతృత్వం వహించిన జె.ఎన్.చౌదరి సైనిక గవర్నర్‌గా పదవీ ప్రమాణం చేశాడు. ఎం.కె.వెల్లొడి ప్రధానిగా నియమించబడ్డాడు.

### ఉద్యమ స్ఫూర్తి ప్రదాతలు

తెలంగాణ సాయుధ పోరాటంలో పురుషులు, స్త్రీలు, పిల్లలు అనే తేడాలు లేకుండా తుపాకులు, బడిసెలు పట్టి రజాకార్ల మూకలను తరిమికొట్టారు. మహబూబ్‌నగర్ జిల్లాలో అప్పంపల్లి, అదిలాబాదు జిల్లాలో నిర్మల్, సిర్పూర్, కరీంనగర్ జిల్లాలో మంథని, మహమ్మదాపూర్, నల్గండ జిల్లాలో మల్లారెడ్డి గూడెం, నిజామాబాదు జిల్లా ఇందూరు తదితర ప్రాంతాలలో పోరాటం పెద్ద ఎత్తున సాగింది. జమలాపురం కేశవరావు, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, షోయబ్ ఉల్లాఖాన్, మల్లు స్వరాజ్యం, రాంజీగోండ్, విశ్వనాథ్‌సూరి, దొడ్డి కొమరయ్య, బెల్లం నాగయ్య, చంద్ర రాజేశ్వరరావు, కిషన్ మోదాని తదితరులు తెలంగాణ విమోచనానికి కృషిచేశారు. వీరందరి కృషి, దాశరథి, కాళోజీల కవితల స్ఫూర్తితో

సామాన్య ప్రజల సైతం ఊరు ఊరునా, వాడవాడనా నిజాం పాలనపై తిరగబడ్డారు. కర్రలు, బరిసెలు, గుత్పలు, కారం ముంతలు, వడిసెలను ఆయుధాలుగా మలచుకొని పోరాడారు. బర్మార్లు, తుపాకులను సంపాదించుకొని యుద్ధరంగంలోకి దిగారు.

## వివిధ జిల్లాలలో తెలంగాణ సాయుధ పోరాటాలు

### ఆదిలాబాదు జిల్లా

ఆదిలాబాదు జిల్లాలో తెలంగాణా సాయుధ పోరాటానికి ఊపిరిపోసిన వ్యక్తులుగా రాంజీ గోండు, కొమరంభీం ప్రసిద్ధిచెందినారు. నిర్మల్ కేంద్రంగా చేసుకొని ఎందరో పోరాటయోధులు రజాకార్లను ఎదురించారు. బ్రిటీష్ వారికి తొత్తులుగా ఉంటూ నైజాం సంస్థానాన్ని నడిపించిన వారిపై తిరగబడ్డారు. జల్–జమీన్–జంగల్ కోసం గిరిజనుల తరుపున పోరాడిన కొమరంభీం, రాంజీగోండుల పోరాటాలు, త్యాగాలు గుర్తుచేసుకోవడానికి సెప్టెంబర్ 17న పలు రాజకీయ పార్టీలు పోటాపోటీ ఏర్పాట్లు చేసుకుంటాయి. రాంజీగోండుతో పాటు అతని వెయ్యిమంది అనుచరులను మర్రిచెట్టుకు సామూహికంగా ఉరితీశారు. ఆ మర్రి "గోండ్ మర్రి", "ఉరుల మర్రి"గా ప్రసిద్ది చెందింది. ఇదే వెయ్యి ఉరులమర్రి సంఘటనగా ప్రసిద్ధి చెందినది. ప్రస్తుతం ఆ చెట్టు లేదు. ఆ ప్రాంతంలో అమరవీరుల స్థూపం ఉంది. గోపిడి రంగారెడ్డి, గంగిశెట్టి విఠల్‌రావు, రాంపోశెట్టి, భీంరెడ్డి తదితరులు తెలంగాణ విమోచనోద్యమ పోరాటంలో ప్రాణాలు కోల్పోయారు. నిజాం సంస్థానంపై పోలీసుచర్య ప్రారంభమై విమోచన పూర్తయ్యేవరకు 5 రోజులపాటు ఆసిఫాబాదు వాసులు ప్రాణాలు పణంగా పెట్టి అలుపెరుగని పోరాటం చేసి రజాకార్లను ముప్పుతిప్పలు పెట్టారు.

### కరీంనగర్ జిల్లా

కరీంనగర్ జిల్లాలో తెలంగాణా సాయుధ పోరాటానికి హుస్నాబాదు మండలం మహ్మదాపూర్ గ్రామానికి ప్రత్యేక స్థానం ఉంది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఈ ప్రాంత ప్రజలు సాయుధపోరాటం బాటపట్టారు. నిజాం అరాచకాలు భరించలేక వారిని తరిమికొట్టేందుకు సిద్ధమయ్యారు. తిమ్మాపూర్ మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన అనభేరి ప్రభాకరరావు, సింగిరెడ్డి భూపతిరెడ్డిల నాయకత్వంలో ప్రజాసైన్యం మార్చి 14, 1946న మహ్మదాపూర్ చేరగా నిజాం సైనికులు అత్యంత పాశవికంగా గుండ్ల వర్షం కురిపించారు. మంథనికి చెందిన రఘునాథరావు కాచే జిల్లాలో మొట్టమొదటి సత్యాగ్రహిగా నిజాం పాలనను వ్యతిరేకించి చరిత్ర సృష్టించాడు. దేశమంతటా ఆంగ్లేయుల పాలన నుంచి స్వేచ్ఛ పొందగా నిజాం సంస్థానం ప్రజలకు స్వాతంత్ర్యం లేకపోవడంతో నిజాం పాలనకు చరమగీతం పాడేందుకు మంథని సమరయోధులు ప్రాణాలు కూడా లెక్కచేయక ఉద్యమాన్ని ముందు ఉండి పోరాటాన్ని కొనసాగించారు. రావి నారాయణ రెడ్డి పిలుపుతో పనకంటి కిషన్‌రావు, సువర్ణ ప్రభాకర్, చొప్పకంట్ల చంటయ్య, డి. రాజన్న, రాంపెల్లి కిష్టయ్య, ఎలిశెట్టి సీతారాం తదితరులు సాయుధ సంగ్రామంలో దూకి బెబ్బులివలె గర్జించారు. శ్రీరాములు నేతృత్వంలోని బృందం స్ఫూర్తితో మహదేవ్‌పూర్ తాలూకాలోని ప్రజలు ఉద్యమంలోకి దూకారు. వేధింపులు అధికం కావడంతో శ్రీరాములు అజ్ఞాతంలోకి వెళ్ళి సెప్టెంబర్ 17, 1948న బయటకు వచ్చాడు. 1952 శాసనసభ ఎన్నికలలో శ్రీరాములు శాసనసభ్యుడిగా విజయం సాధించాడు.

### ఖమ్మం జిల్లా

తెలంగాణ ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తూ భోగలాలసమైన, విలాసవంతమైన జీవితాలు గడిపే నిజాం నిరంకుశపాలన రోజుల్లో ఖమ్మం జిల్లాలో సాయుధ పోరాటం ఉధృతంగా సాగించి, ఇల్లెందు, బూర్గంపాడు, భద్రాచలం పరిధిలో రజాకార్లతో సాగించిన పోరాటం చారిత్రాత్మకం. అనేక ప్రజాఉద్యమ దళాలకు తుమ్మ శేషయ్య, పాటి జగ్గయ్య, సుంకరి

మల్లయ్య, దామినేని వెంకటేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించారు. జమలాపురం కేశవరావు కలెక్టరేట్ కార్యాలయంలోని ఉద్యోగాన్ని వదిలి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడినాడు. బొమ్మకంటి సత్యనారాయణరావు స్వచ్ఛంద దళాన్ని ఏర్పాటుచేసి మతదురహంకారులైన రజాకార్లపై దాడులు నిర్వహించి ప్రజల పక్షాన నిలిచాడు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన జలగం వెంగళరావు జాయిన్ ఇండియా ఉద్యమానికి ఖమ్మంలో నాయకత్వం వహించి రజాకార్లను ఎదుర్కొన్నాడు. మాజీ ఎమ్మెల్సీ కవి, నవలాకారుడైన హీరాలాల్ మోరియా జాయిన్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ప్రజలకు అండగా నిలబడ్డాడు.

## మెదక్ జిల్లా

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, విముక్తి కోసం జరిగిన పోరాటంలో మెదక్ జిల్లాకు చెందిన పలువురు యోధులు పాలుపంచుకున్నారు. నైజాం పోలీసుల చిత్రహింసలు, నిర్బంధాలు, జైలు శిక్షలను కూడా లెక్కచేయకుండా పోరాటం కొనసాగించారు. ఆయుధాలను చేతపట్టి మిలిటరీలా దాడులు చేస్తూ రజాకార్లను గడగడలాడించారు. నిజాం నవాబు హిందూ దేవాలయాలలో భజనలు చేయవద్దని హుకుం జారీచేస్తే దాన్ని దిక్కరించి భజనలు చేశారు. నైజాం సర్కారు ఆజ్ఞలను దిక్కరించి ఆగష్టు 15న జాతీయ జెండాలను రెపరెపలాడించారు. మెదక్ పట్టణానికి చెందిన చోళ లింగయ్య ఇండియన్ నేషనల్ ఆర్మీలోని ఇంజనీర్ ఉద్యోగానికి రాజీనామా చేసి తనకున్న మిలిటరీ పరిజ్ఞానంతో రజాకార్ల దాడులను తిప్పికొట్టడం కోసం రక్షణ దళాన్ని ఏర్పాటు చేశాడు. వెల్దుర్తి మాణిక్యరావు తన రచనల ద్వారా అక్షరాయుధాలను సంధించి నిజాంపై గళమెత్తాడు. అనేక పత్రికలలో వ్యాసాలు, కవితలు రాసి ప్రజలలో చైతన్యం నింపినాడు. మాణిక్యరావు రాసిన 'రైతు పుస్తకం"ను నిజాం సర్కారు నిషేధించింది. తొలి ఆంధ్రమహాసభలు జిల్లాలోని జోగిపేటలోనే నిర్వహించారు.

## నల్గొండ జిల్లా

తెలంగాణ విమోచనోద్యమానికి బీజాలు పడింది నల్గొండ జిల్లాలోనే. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్యల స్ఫూర్తితో ఎందరో పోరాటయోధులు తయారై నిరంకుశ నిజాంకు, అతడి తొత్తులైన రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించారు. ఎందరో పోరాటయోధులు తయారై నిరంకుశ నిజాంకు, అతడి తొత్తులైన రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించారు. సాయుధపోరాటంలో మొట్టమొదటి సారిగా నిజాం తూటాలకు అమరుడైన వ్యక్తిగా దొడ్డి కొమరయ్య చరిత్రలో నిలిచాడు. విసునూరు ప్రాంతంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధీరత్వం పలువురికి మార్గదర్శకం చేసింది. నల్గొండ జిల్లాలో తెలంగాణ సాయుధ పోరాటానికి కేంద్రబిందువు మల్లారెడ్డి గూడెం. ఖాసింరజ్వీ నిరంకుశ విధానాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర మల్లారెడ్డిగూడెం పోరుబిడ్డలది. చిన్నపిల్లలు సైతం వరిసెలతో రాళ్ళు రువ్వి నైజాం నిరంకుశత్వాన్ని పారదోలేందుకు నడుం బిగించారు. 1946 డిసెంబరు 1న నిజాం మిలటరీ ఆకస్మాత్తుగా గ్రామంపై దాడిచేయగా రజాకార్లకు ఎదురొడ్డి పోరాడిన అప్పిరెడ్డి, ముంగి వీరయ్య, నందిరెడ్డి నర్సిరెడ్డి, అలుగుల వీరమ్మలు కాల్పులకు గురయ్యారు. వీరి మరణానంతరం నిజాం ప్రభుత్వం 400 మందిని అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేసింది. ఈ సంఘటన జిల్లా పోరాట చరిత్రలోనే ప్రధాన భూమిక వహించింది. ఆరుట్ల రాంచంద్రారెడ్డి, కమలాదేవి, రేణికుంట రామిరెడ్డి కదలనుపాక ప్రాంతములో ఉద్యమానికి ఊపిరిపోశారు. కరీంనగర్ నుంచి వచ్చిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డిలు ఉద్యమానికి దోహదపడ్డారు. కొండవీటి రాధాకృష్ణ, కొండవీటి సత్తిరెడ్డి, రామలింగారెడ్డి, మల్లుస్వరాజ్యం, కోదాటి నారాయణరావు తదితరులు నిరంకుశ నిజాంపాలనకు వ్యతిరేకంగా పోరాడినారు.

## మహబూబ్‌నగర్ జిల్లా

నిరంకుశ నిజాం పాలనకు, దాష్టీక రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా మహబూబ్‌నగర్ పట్టణ ఉద్యమకారులకు వేదికగా నిలిచిన తూర్పుకమాన్. మహబూబ్‌నగర్ జిల్లాలో నిజాంపై తిరగబడిన ప్రధాన సంఘటన అప్పంపల్లి సంఘటన. 1947

అక్టోబర్ 7న ఆత్మకూరు, అమరచింత సంస్థాన పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో తెలంగాణ భారతదేశంలో విలీనం చేయాలని బెల్లం నాగన్న నాయకత్వంలో నిజాంపాలనకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించారు. అప్పంపల్లి పరిసర గ్రామాలైన నెల్లికొండ, వడ్డేమాన్, దాసరపల్లి, అంకాల, అమరచింత తదితర గ్రామాలకు చెందిన రెండువేలమంది ఉద్యమకారులు తెలంగాణ విమోచన కొరకు సత్యాగ్రహం చేశారు. ఈ సత్యాగ్రహాన్ని అణచివేయడానికి నిజాం సైనికులకు చేతకాలేదు. మహబూబ్‌నగర్ నుంచి రిజర్వ్‌డ్ దళాలను రప్పించి సైనిక చర్య జరిపారు. బెల్లం నాగన్నతో పాటు పలు ప్రముఖులను అరెస్టు చేయాలని నిజాం సైనికులు నిర్ణయించిననూ ప్రజలు ప్రతిఘటించడంతో తోకముడిచారు. ఆ సాయంత్రం ఉద్యమకారులపై కాల్పులు జరపడంతో 11మంది ఉద్యమకారులు మరణించగా, 25మంది తీవ్రంగా గాయపడ్డారు. అదే సమయంలో నెల్లికొండికి చెందిన కుక్కుల కిష్టన్న తన ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి తన ఘనకార్యాన్ని చాటి చెప్పాడు. అప్పటి తాలుకా గిర్దావర్ మరియు పోలీస్ ఇన్స్‌పెక్టర్ ఇతన్ని అరెస్టు చేసి తీసుకువెళ్తుండగా ప్రజల ప్రతిఘటనకు భయపడి కిష్టన్నను వదిలి పారిపోయారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా తూర్పుకమాన్‌పై జాతీయజెండాను ఎగురవేయాలని స్వాతంత్ర్య సమరయోధులు సంకల్పించారు. నిజాం పోలీసుల కళ్ళుగప్పి ఉద్యమకారులు తూర్పుకమాన్‌పై జెండాను ఎగురవేసి తమ పంతం నెగ్గించుకున్నారు. తూర్పుకమాన్ ఉద్యమకారులకు వేదికగా నిలిచింది. నారాయణపేట ఆర్యసమాజ్ నాయకులు, సీతారామాంజనేయ గ్రంథాలయోద్యమ నాయకులు, జడ్చర్లలో ఖండేరావు, కొడంగల్‌లో గుండుమల్ గోపాలరావు, కల్వకుర్తిలో లింగారెడ్డి, మహబూబ్‌నగర్ పట్టణంలో పల్లర్ల హనుమంతరావు, అయిజలో దేశాయి నర్సింహారావు, గద్వాల్‌లో పాగ పుల్లారెడ్డి, వనపర్తిలో శ్రీహరి తదితరులు నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు.

## నిజామాబాదు జిల్లా

జిల్లాలోని నీలకంఠేశ్వర ఆలయం ప్రాంగణంలో జరిగిన ఆంధ్రమహాసభ తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికింది. నిజాం వ్యతిరేక పోరాటంలో జిల్లాలోని ఇందూరు మొదట నిలిచింది. ఆర్యసమాజం స్ఫూర్తినిచ్చింది. ఇందూరులో రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టిన కిషన్ మోదానిని ముష్కరులు కాల్చిచంపారు. ఆయన మరణంతో ఉద్యమం తీవ్రమైంది. వందలాది తెలంగాణ విమోచన యోధులను నిజామాబాదు ఖిల్లా జైలులో బంధించి రజాకార్లను ఉసిగొల్పి నిజాం ఆకృత్యాలకు పాల్పడ్డాడు. ఈ ఖిల్లా వందలాది యోధుల మరణానికి మూగసాక్షిగా నిలిచింది. ఇది రాజకీయ ఖైదీలకు బొందలగడ్డ అని నిజాం ప్రకటించాడు. ఈ అణచివేతలను నిరసిస్తూ అక్కడే ఉన్న ప్రముఖ కవి దాశరథి ఓ నిజాము పిశాచమా అని గద్దించాడు. నిజామాబాదు జైలులో ఉన్నప్పుడే ప్రముక కవి దాశరథి కృష్ణమాచార్యులు నా తెలంగాణ కోటి రతనాల వీణ అనే గేయాన్ని ఖిల్లా జైలు గోడలపై రాశాడు. కామారెడ్డి ప్రాంతంలో రైతుల వద్ద నుంచి బలవంతంగా సేకరించిన ధాన్యాన్ని భిక్నూర్ రైల్వేస్టేషన్ సమీపంలోని గిర్నీలో దాచేవారు. 1947 సాయుధ యోధులు ధాన్యాగారంపై దాడిచేశారు. ఈ సంఘటనలో కీలకపాత్ర వహించిన కుర్రిబాల్ లింగం, వెంకటబాలయ్య తదితర ఐదుగురిని నిజామాబాదు ఖిల్లా జైలుకు పంపించారు. తాడ్వాయి మండలానికి చెందిన రాఘవరెడ్డి ఆర్య సత్యాగ్రహంలో పాల్గొని 6 నెలలు జైలుకు వెళ్ళాడు. కామారెడ్డికి చెందిన ప్రముఖ చిత్రకారుడు ఫణిహారం రంగాచారి నిజాం దురాగతాలపై చిత్రాలు గీసి, ప్రదర్శించి ప్రజలలో చైతన్యం తెచ్చాడు. ఇతని చిత్రాలు ఇప్పటికీ హైదరాబాదులోని ముక్దుం భవన్‌లో ఉన్నాయి. బాన్సువాడకు చెందిన లక్కకిష్టయ్య 100 మంది యువకులతో ఆయుధాలు చేపట్టి నిరంకుశ నిజాంకు, దాష్టీక రజాకార్లకు వ్యతిరేకంగా సాయుధ ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించాడు. రజాకర్ ఖాసీంరజ్వీ తమ్ముడు అబ్బాస్‌రజ్వీ కామారెడ్డి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసిన కాలంలో అతను పెట్టిన బాధలను అనుభవించిన వారిలో కామారెడ్డి ఎమ్మెల్యే బి.బాలయ్య ఒకరు. దేశభక్తి గీతాలు పాడినందుకు చావుదెబ్బలు తినవలసి వచ్చింది. ఎల్లారెడ్డి మండలం కళ్యాణి

గ్రామంలో సుంకి కిష్టయ్య నిజాం వ్యతిరేక ఉద్యమాన్ని ముందుండి నడిపించాడు. 1947 గాంధీజయంతి రోజున కళ్యాణిలో జరిగిన పోరాటంలో ఏడుగురిని అరెస్టు చేసి బీదర్ జైల్లో ఉంచారు. మారుమూల పల్లె మానాల, రజాకార్ల గుండెల్లో రైళ్ళు నడిపించింది. తెలంగాణ విముక్తి కోసం రజాకార్లకు వ్యతిరేకంగా తుపాకులు, మందుగుండులు స్వంతంగా తయారుచేసుకున్నారు. ఆర్మూర్, కామారెడ్డి, సిర్పూర్ ప్రాంతాలకు మానాల కేంద్రంగా పనిచేసింది. బద్దం ఎల్లారెడ్డి తదితరులు ఇక్కడే పోరాటయోధులకు గెరిల్లా శిక్షణ ఇచ్చేవారు.

## వరంగల్ జిల్లా

కాకతీయులు ఏలిన గడ్డపై రజాకార్లను ఎదిరించిన వ్యక్తిగా బత్తిన మొగలయ్య గౌడ్ చరిత్రలో నిలిచిపోయారు. స్టేట్ కాంగ్రెస్ పిలుపు మేరకు ప్రాణాలకు తెగించి ఊరూరా త్రివర్ణ పతాకాలు ఎగురవేస్తూ దేశభక్తిని చాటుతున్న సమయంలో వరంగల్ తూర్పుకోటలో బత్తిన మొగులయ్య గౌడ్ ఆగష్టు 11, 1946న రజాకార్ల దాష్టీకాలకు గుర్రై బలయ్యాడు. దీనితో వరంగల్లులో రజాకార్ల ఉద్యమం ఊపందుకొంది. బైరాన్‌పల్లి గ్రామంపై పడి ఊరును వల్లకాడు చేసి దొరికినవన్నీ నేలరాల్చి కౄరత్వాన్ని ప్రదర్శించిన రజాకార్లు కూటిగల్లు మీద అదే ప్రతాపాన్ని చూపారు. 18 మందిని నిలబెట్టి రాక్షసంగా కాల్చిచంపారు. ఆ తర్వాత విమోచనకారులు నిజాంపై, రజాకార్లపై ఎదురుదాడులకు దిగారు. చాకలి ఐలమ్మ ధీరత్వం పలువురికి మార్గదర్శకం చేసింది. పోరాటయోధులు తొర్రూరులో పోలీసు క్యాంపుపై దాడిచేసి దాన్ని లేవనెత్తించారు. అమ్మాపురంకు చెందిన అనేకమంది పోరులో పాల్గొన్నారు.

## హైదరాబాదు

హైదరాబాదులో మరియు ఇప్పటి రంగారెడ్డి జిల్లా ప్రాంతాలలో కూడా నిజాం మరియు రజాకార్ల బాధలను పడలేక ప్రజలు ఎదురుతిరిగారు. నారాయణరావు పవార్, గంగారాం ఆర్య, జగదీష్ ఆర్య, కొక్కుడాల జంగారెడ్డి, వెదిరె రమణారెడ్డి, ఆర్.కేశవులు, తొండుపల్లి వెంకటరావు, మందుముల నర్సింగరావు, షోయబుల్లాఖాన్, కాటం లక్ష్మీనారాయణ తదితరులు నిజాంకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేశారు. నారాయణరావు పవార్ ఏకంగా నిజాంపై బాంబులు విసిరి సంచలనం సృష్టించాడు. షోయబుల్లాఖాన్ తమ ఇమ్రోజ్ పత్రికలో నిజాంకు వ్యతిరేకంగా వ్యాసాలు రచించినందుకు నడిరోడ్డుపైనే గుండాల చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. రజాకారుల నిరంకుశత్వానికి విసిగిపోయి శంషాబాద్ ప్రాంతానికి చెందిన గంగారం నారాయణరావు పవార్‌తో కలిసి నిజాంపై బాంబుదాడిలో పాల్గొన్నాడు. రజాకార్లు సాగించిన అత్యాచారాలను వర్ణించాలంటే గుండెలు అదిరిపోవడమే కాదు కళ్లలోంచి రక్తాశ్రువులు ప్రవహిస్తాయి. శంషాబాదుకే చెందిన గండయ్య హిందువులను నీచంగా చూడడం భరించలేక పోరాటాన్ని ఉధృతం చేశాడు. అతన్ని అరెస్టు చేసి జైల్లోవేసిన పిదప క్షమాపణలు చెబితే వదిలేస్తామని నచ్చజెప్పిననూ ఆయన అందుకు నిరాకరించాడు. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలు పోరాటయోధులకు పెట్టనికోటలాంటివి. ఇప్పటి రంగారెడ్డి-నల్గొండ జిల్లా సరిహద్దులో ఉన్న రాచకొండ గుట్టలను పోరాటయోధులు సమర్థంగా వినియోగించుకున్నారు. వీరిలో మద్దికాయల ఓంకార్ ప్రముఖుడు. యాచారం ప్రాంతంలో బర్ల శివయ్య విమోచనుద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. పరిగి మండలానికి చెందిన అల్కిచర్ల అంతయ్య, దారూరు మండలానికి చెందిన రుమ్మ కిష్టప్పలు కూడా పోరాటంలో పాల్గొన్నారు. రజాకార్ సైన్యంలోని ఒక శాఖ ఉన్న షాబాద్‌లో రజాకార్లను ఒంటిచేతితో ఎదుర్కొన్న ఘనత కిష్టయ్య జోషికి దక్కుతుంది. రజాకార్లు తుపాకులు, బల్లేలు పట్టుకొని గ్రామంలో తిరుగుతూ బలవంతపు వసూళ్ళు, అరాచకాలతో ప్రజలను భయభ్రాంతులను చేస్తున్న సమయంలో కిష్టయ్య జోషి ఇంటిలో మర్రి చెన్నారెడ్డి (మాజీ ముఖ్యమంత్రి), సత్యనారాయణ రెడ్డి (మాజీ గవర్నరు) తదితరులు సమావేశమై పోరాటమార్గం చేశారు.

## విమోచనోద్యమ కాలంలో స్ఫూర్తినిచ్చిన గేయాలు

నిరంకుశ నిజాం వ్యతిరేకోద్యమంలో ఎందరో కవులు, రచయితలు ప్రముఖపాత్ర వహించారు. వారు తమ కవితలు, రచనల ద్వారా ప్రజలలో జాగృతిని కల్పించడమే కాకుండా స్వయంగా ఉద్యమాలలో పాల్గొని జైలుకు వెళ్ళారు. దాశరథి లాంటి వారు కారాగారంలోనే ఉంటూ గోడలపై బొగ్గుతో నిజాం వ్యతిరేక కవితలు రాశారు. ప్రజాకవి కాళోజీ లాంటివారు స్థానిక ప్రజలకు అర్థమయ్యే విధంగా ఉగ్రరూతలూగించే కవితలు జనంలోకి తీసుకువెళ్లారు.

నిజామనగ ఎంతరా... వాడి తాహతెంతరా...
అంతగలసి తంతెమల్ల వాడి అంతులేదురా...

నవయుగంబున నాజీ నగ్న నృత్యమింకెన్నాళ్ళు.....
హింసపాపమని యెంచు దేశమున హిట్లరిత్వమింకెన్నాళ్ళు. (కాళోజి)

మన కొంపలార్చిన, మన స్త్రీల చెరిచిన...
కండకండలుగా కోసి కాకులకు వేయాలె, కాలంబురాగానె కాటేసి తీరాలె (కాళోజి)

## చరిత్ర

### క్రీ.శ. 1150 నాటికి తెలంగాణలో రాజ్యాలు

పురాతన రాతియుగంనుంచే తెలంగాణ ప్రాంతం ఉనికిని కలిగియుంది. పూర్వ రాతియుగం కాలం నాటి అవాసస్థలాలు వేములపల్లి, ఏటూరు నాగారం, బాసర, బోథ్, హోలియా, క్యాతూర్ తదితర ప్రాంతాలలో బయటపడ్డాయి. వాడపల్లి, వెల్టూరు, పోచంపాడు, ఎల్లారెడ్డిపేట తదితర ప్రాంతాలలో బృహశ్శిలాయుగం నాటి ఆనవాళ్ళను పురావస్తు శాస్త్రవేత్తలు సేకరించారు. షోడశ మహాజనపదాల కాలంలో దక్షిణాదిలోని ఏకైక జనపదం ఈ ప్రాంతంలోనిదే. పోదన్ (నేటి బోధన్) దీని రాజధానిగా ఉండింది. బౌద్ధ గ్రంథాలలో కూడా ఈ సమాచారం నిక్షిప్తమైయుంది. బుద్ధుడి కాలంలో సుజాతుడు బోధన్ పాలకుడిగా ఉన్నట్లు బౌద్ధ వాఙ్మయం తెలియజేస్తుంది. బుద్ధి సమకాలికుడు బావరి స్థిరపడ్డ ప్రాంతం నేడు బావనకుర్తి (ఆదిలాబాదు జిల్లాలో నదీద్వీపం)గా పిలువబడుతుంది. మత్స్యపురాణంలో మంజీరక దేశం (నేటి మంజీరానది పరివాహక ప్రాంతం) ప్రస్తావన కూడా ఉంది. ప్రతిష్ఠానపురం (పైఠాన్) రాజధానిగా పాలించిన ములక రాజ్యం గోదావరి నది సరిహద్దు వరకు ఉండగా అందులో నేటి ఆదిలాబాదు జిల్లా ప్రాంతం భాగంగా ఉంది. అప్పుడు ఉత్తర–దక్షిణ ప్రధానమార్గం ఈ రాజ్యంగుండా ఉండేది. విదేశాలలో ఉండే బౌద్ధులు దీనిని మంజీరకమని పిలిచారు (నేటి మంజీరానది పరివాహక ప్రాంతం). షోడశ మహాజనపదాలలో మగధ రాజ్యం బలపడి చాలా రాజ్యాల్ని ఆక్రమించగా అప్పుడు అశ్మక రాజ్యం కూడా మగధలో విలీనమైంది. ఆ తర్వాత నందరాజులు, ఆ పిదప మౌర్యులు ఈ ప్రాంతాన్ని పాలించారు.

### మౌర్యుల కాలం

మౌర్యుల కాలంలో ఈ ప్రాంతం భాగంగా ఉండేదనడానికి అశోకుని 13వ శిలాశాసనం ఆధారంగా చరిత్రకారులు నిర్ణయించారు. మౌర్యుల కాలంలో పర్యటించిన విదేశీ యాత్రికుడు మెగస్తనీసు ఆంధ్రులకు 30 దుర్గాలున్నాయని పేర్కొనగా అందులో కదంబపూర్ (కరీంనగర్), పౌదన్యపురం (బోధన్), పిధుండ, ముషిక, ధూళికట్ట, పెద్దబొంకూర్, ఫణిగిరి, కొండాపురం, కోటిలింగాల, గాజులబండ ముఖ్యమైనవి. ఇవన్నీ నేటి తెలంగాణ ప్రాంతంలోనివే. ఇంకనూ బయటపడాల్సిన ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. మెగస్తనీస్ ఎంతో బలవంతమైనదిగా వర్ణించిన ఆంధ్రరాజ్యం బహుశా

ములక అస్సక లేదా ప్రతిష్టాన రాజ్యమే అయి ఉంటుందని ప్రముఖ చిత్రకారుదు బి.ఎస్.ఎల్. హనుమంతరావు పేర్కొన్నారు.

**శాతవాహనుల కాలం**

శాతవాహనుల కాలంలో కోటిలింగాల ఒక వెలుగు వెలిగిన ప్రాంతం. శాతవాహనుల తొలి రాజధాని కూడా ఇదే. అయితే కొన్ని దశాబ్దాల వరకు ప్రతిష్టానపురం మరియు ధరణికోటనే తొలి రాజధానిగా పరిగణించారు. శాతవాహనులకు సంబంధించిన పలు నాణేలు కోటిలింగాల మరియు దాని పరిసరాలలో లభ్యమయ్యాయి. కాబట్టి శాతవాహనుల తొలి కేంద్రస్థానం గోదావరి తీరంలోని తెలంగాణ ప్రాంతమేనని పరిశోధకులు నిర్ణయించారు. శాతవాహనుల అనంతరం తెలంగాణ ప్రాంతం మొత్తం కలిపి పాలించిన రాజ్యాలు లేవు. విజయపురి కేంద్రంగా పాలించిన ఇక్ష్వాకుల రాజ్యంలో తెలంగాణ తూర్పు ప్రాంతాలు భాగంగా ఉండేవి. ఇదే కాలంలో ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని వాకాటకులు పాలించారు. వాకాటక రాజు ప్రవరసేనుడి కాలంలో మొత్తం తెలంగాణ ప్రాంతం వాకటక రాజ్యంలో కలిసిపోయింది. ఇక్ష్వాకులకు సామంతులుగా ఉన్న విష్ణుకుండినులు కూడా ఇక్ష్వాకుల తర్వాత స్వతంత్ర్యంగా ఏర్పడి రాజ్యపాలన చేశారు. ఈ విష్ణుకుండినుల జన్మభూమి తెలంగాణయేనని ప్రసిద్ధ చరిత్రకారుదు బి.ఎన్.శాస్త్రి పరిశోధనల ద్వారా నిరూపించాడు. ఇంద్రపాలనగరంలోని మరేశ్వర, రామేశ్వర మల్లికార్జున ఆలయాలు, కీసరలోని రామలింగేశ్వర, షాద్‌నగర్ సమీపంలోని రామలింగేశ్వర ఆలయాలు విష్ణుకుండినుల కాలం నాటివి.

**బాదామి చాళుక్య కాలం**

బాదామి చాళుక్యుల కాలంలో తెలంగాణ మొత్తం వీరి పాలనలో ఉండేది. అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన ఆలంపూర్ ఆలయాలు ఈ కాలంలోనే నిర్మించబడ్డాయి. ఆలంపూర్‌లో పలు సంఖ్యలో వీరి రాతి శాసనాలు ఉన్నాయి. మొదటి పులకేశి యొక్క శాసనం నల్గొండ జిల్లా ఏలేశ్వరంలో లభ్యమైంది. భవభూతి ఈ కాలంనాటి ప్రముఖ తెలంగాణ కవి.

**రాష్ట్రకూటుల కాలం**

రెండో కీర్తివర్మతో చాళుక్యవంశం అంతం కాగా మాన్యఖేతం రాజధానిగా రాష్ట్రకూటులు పాలన సాగించారు. దంతిదుర్గని కాలంలో తెలంగాణ మొత్తం రాష్ట్రకూటుల పాలనలో ఉండేది. తెలంగాణలో తొలి గద్యశాసనం “కొరివి శాసనం” ఈ కాలం నాటిదే. రాష్ట్రకూటుల సామంతులుగా ఉన్న వేములవాడ చాళుక్యులు బోధన్, వేములవాడలో స్వతంత్ర్య పాలన చేశారు.

**కళ్యాణి చాళుక్యకాలం**

రాష్ట్రకూట రెండోకర్కరాజును ఓడించి రెండో తైలపుడు కళ్యాణి చాళుక్య రాజ్యం స్థాపించాడు. ప్రముఖ కవి రన్నడు ఇతని ఆస్థాన కవి. మహబూబ్‌నగర్ జిల్లా గంగాపురంలోని చెన్నకేశవ స్వామి ఆలయం ఈ కాలంలోనే నిర్మింపబడింది. ఈ ప్రాంతంలో వీరి పలు శాసనాలున్నాయి. ఇదే కాలంలో ఖమ్మం ప్రాంతంలో ముదిగొండ చాళుక్యులు పాలించారు. పాలమూరు జిల్లా మధ్యభాగం కందూరి చోడుల పాలన కిందకు ఉండేది.

**కందూరి చోడులు**

క్రమక్రమంగా కందూరు చోళరాజ్యం విస్తరించింది. తొలి కాకతీయుల కాలం నాటికి ఇది కాకతీయ రాజ్యం కంటే పెద్ద రాజ్యంగా విలసిల్లింది. కందూరు, మగతల (నేటి మక్తల్), వర్ధమానపురం (నేటి నంది వడ్డెమాన్), గంగాపురం, అమరాబాద్, భువనగిరి, వాడపల్లి, కొలనుపాక ఈ కాలంలో పెద్ద పట్టణాలుగా విలసిల్లాయి. విక్రమాదిత్యుని కుమారుదు

తైలపుని కాలంలో రాజ్యాన్ని రెండుగా చేసి ఇద్దరు కుమారులను రాజులుగా చేశాడు. దానితో ఇప్పటి నల్గొండ, పాలమూరు జిల్లా ప్రాంతలలో వేర్వేరు పాలన సాగింది. గోకర్ణుడు తన రాజధానిని పానగల్లు నుంచి వర్ధమానపురానికి తరలించాడు. కందూరు చోడుల శాసనం ఒకటి మామిళ్ళపల్లిలో కూడా లభ్యమైంది. ఇదే కాలంలో వరంగల్ ప్రాంతంలో పొలవాస పాలకులు రాజ్యం చేశారు. అనుమకొండ (నేటి హన్మకొండ ప్రాంతం) మాత్రం కొలనుపాక రాజధానిగా కళ్యాణి చాళక్యులే పాలించారు.

### కాకతీయ కాలం

తొలి కాకతీయుల కాలంలో కాకతీయ సామ్రాజ్యం ఉత్తర తెలంగాణకే పరిమితమై ఉండగా రుద్రదేవుడు కందూరు చోడరాజ్యంపై దండెత్తి వర్ధమానపురాన్ని నాశనం చేసి తన సామంతులను పీఠం అధిష్ఠింపచేశాడు. తెలుగులో తొలి రామాయణం రంగనాథ రామాయణం రచించిన గోన బుద్ధారెడ్డి ఈ కాలంవాడే. ఈయన సోదరి కుప్పాంబిక తొలి తెలుగు కవయిత్రిగా ఖ్యాతి చెందింది. క్రీ.శ.1323లో ఢిల్లీ సుల్తానుల దాడితో కాకతీయ సామ్రాజ్యం అంతంకాగా తెలంగాణ ప్రాంతం సుల్తానుల వశమైంది. అయితే కొంతకాలానికే ప్రతాపరుద్రుని సేనానిగా పనిచేసిన రేచర్ల సింగమ నాయకుడు స్వతంత్రించి పద్మనాయక రాజ్యాన్ని స్థాపించాడు. ఇది దక్షిణ తెలంగాణ ప్రాంతంలో పాలన సాగించగా, ముసునూరి పాలకులు ఈశాన్య తెలంగాణలో కొంతవరకు పాలించారు. ఆ తర్వాత కృష్ణానదికి దక్షిణభాగం ఉన్న తెలంగాణ ప్రాంతం విజయనగర సామ్రాజ్యంలో భాగమైంది. ఉత్తరభాగం మాత్రం గోల్కొండ సుల్తానుల ఆధీనంలో ఉండేది.

### కుతుబ్‌షాహీల కాలం

క్రీ.శ.1565లో విజయనగర సామ్రాజ్యం అంతం కాగా, దక్షిణ తెలంగాణ ప్రాంతం కుతుబ్‌షాహీల పాలనలోకి వచ్చింది. ఉత్తర ప్రాంతంలో అంతకు క్రితమే బహమనీలు పాలించారు. బహమనీ సామ్రాజ్యం ఐదు ముక్కలు అయిన పిదప గోల్కొండ ప్రాంతాన్ని కుతుబ్‌షాహీలు రాజ్యమేలారు. కుతుబ్‌షాహీల ఉచ్ఛదశలో కూడా కృష్ణానదికి దక్షిణాన ఉన్న తెలంగాణ ప్రాంతం (రాయచూర్ డోబ్‌లోని నడిగడ్డ ప్రాంతం) ఆదిల్‌షాహీల పాలన కింద ఉండేది. అయితే ఇది తరుచుగా చేతులు మారింది. 1687లో ఈ ప్రాంతం మొఘలులవశమైంది.

### ఆసఫ్‌జాహీల కాలం

క్రీ.శ. 1724 నుంచి తెలంగాణ ప్రాంతాన్ని ఆసఫ్‌జాహీలు పాలించారు. రాజభాషగా పర్షియన్ స్థానంలో ఉర్దూ ప్రవేశపెట్టారు. స్థానిక ప్రజలను అణగద్రొక్కి ఢిల్లీనుంచి ఉద్యోగస్తులను రప్పించడంతో ముల్కీ ఉద్యమం తలెత్తింది. క్రమక్రమంగా ప్రజలలో తలెత్తిన స్వేచ్ఛా భావనలతో 20వ శతాబ్ది ప్రారంభం నుంచి పలు రచయితల మూలంగా ప్రజలలో చైతన్యం వచ్చింది. సురవరం ప్రతాపరెడ్డి 1925లో గోల్కొండ పత్రికను స్థాపించడం, 1930 నుంచి నిజాం రాష్ట్ర ఆంధ్రమహాసభలు జరగడంతో ప్రజలలో చైతన్యం అధికమైంది. సురవరంతో పాటు బూర్గుల రామకృష్ణారావు, పులిజాల వెంకటరావు, కొండా వెంకట రంగారెడ్డి, మాడపాటి హన్మంతరావు, మందుముల నరసింగరావు, రావి నారాయణ రెడ్డి, జమలాపురం కేశవరావు తదితరులు ఉద్యమాన్ని ఉధృతం చేశారు.

### తెలంగాణ విమోచనోద్యమం

1947, ఆగష్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిననూ తెలంగాణ ప్రాంతం నిజాం పరిపాలనలో హైదరాబాదు సంస్థానంలో భాగంగా ఉండేది. ఆ తరువాత పోలీసు చర్య ద్వారా 1948, సెప్టెంబరు 17న ఇది భారతదేశంలో కలుపబడింది. ఈ పోరాటంలో (తెలంగాణ విమోచనోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం) నాటి రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ముఖ్య భూమిక పోషించినది. 1948 నుంచి హైదరాబాదు రాష్ట్రంగా కొనసాగించి, వెల్లొడి మరియు బూర్గుల

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/3+Pack+Book+Set+Balu+Publications**

* * *